నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023

NALGONDA

పేజీలు PAGES : 12


# జయహో కేసీఆర్

## మిర్యాలగూడ, దేవరకొండ, హుజూర్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్

మిర్యాలగూడ, దేవరకొండ, హుజూర్‌నగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. అభిమాన నేత కేసీఆర్‌ను చూసేందుకు, ఏం చెప్తారో వినేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ట్రాక్టర్లు, ఆటోలతోపాటు వివిధ వాహనాల్లో పార్టీ శ్రేణులతోపాటు ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చారు. సభలో సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని జనం ఆసక్తిగా విని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మద్దతు పలికారు. కళాకారుల ఆటపాటలు ఉర్రూతలూగించగా..జై బీఆర్‌ఎస్.. జై కేసీఆర్ నినాదాలు మార్మోగాయి. ‘ఉత్తమ్ కుమార్‌రెడ్డి రైతుబంధు వద్దంటున్నాడు. రేవంత్‌రెడ్డి రైతులకు 3 గంటల కరెంటు చాలంటున్నాడు.. కాంగ్రెస్‌లో డజను మంది ముఖ్యమంత్రి అభ్యర్థులు ఉన్నారు. బీఆర్‌ఎస్‌లో ఒక్కరే ముఖ్యమంత్రి.. మరి ఏ పార్టీ కావాలి.. ఎవరు కావాలో తేల్చుకోవాలి’ అని అడుగగా బీఆర్‌ఎస్ వెంటే మేము అంటూ జనం చేతులెత్తి నినదించారు.

*– మిర్యాలగూడ/దేవరకొండ, అక్టోబర్ 31*

II





మిర్యాలగూడ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున హాజరైన జనం

# భాస్కర్‌రావు గెలుపులోనే మిర్యాలగూడ అభివృద్ధి

## లక్ష ఓట్ల మెజారిటీతో ఆశీర్వదించండి

**కళాభారతి భవనమే భాస్కర్‌రావు ఆలోచనకు దర్పణం లాంటిది**

**బీఆర్‌ఎస్‌తోనే సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు**

**యాదాద్రి పవర్ ప్లాంట్‌లో స్థానికుల ఉద్యోగాలకు భరోసా**

**భాస్కర్‌రావు నా కుడిభుజం లాంటోడు.. నిరంతరం ప్రజల కోసమే తపన**

**మిర్యాలగూడ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**

**రూ.4,600 కోట్లతో మిర్యాలగూడ అభివృద్ధి.. మరొకసారి అవకాశం ఇవ్వండి : బీఆర్‌ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

2లో..



మిర్యాలగూడ సభలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

‘మీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు నా కుడి భుజం లాంటోడు. ఎప్పటికప్పుడు పెద్దమనిషిలా సలహాలిస్తూ, అన్ని ముఖ్యమైన మీటింగుల్లో నా వెంట ఉంటారు. ఈ విషయాలు ఆయన బయటకు చెప్పరు. భాస్కర్‌రావు లేకుండా ఏ ముఖ్యమైన మీటింగ్ కూడా జరుగదు. భాస్కర్‌రావు న్యాయంగా, ఇమాందారీగా పనిచేస్తారు. ఇంత ఉత్తమమైన భాస్కర్‌రావును లక్ష మెజార్టీతో గెలిపించండి. మిర్యాలగూడ ప్రజల కోసం ఆయన కోరిన కోరికలన్నీ తప్పకుండా నెరవేర్చే బాధ్యత నాది. గోదావరి జలాలను పెద్దదేవులపల్లి రిజర్వాయర్‌కు తరలించడం ద్వారా సాగర్ ఆయకట్టులో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే బాధ్యత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకుంటుంది. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటులో జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డితో పాటు భాస్కర్‌రావు పాత్ర ఎంతో కీలకం. రానున్న రోజుల్లో అక్కడ స్థానికులకు ఉద్యోగాల కల్పిస్తాం’ అని బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. మిర్యాలగూడలో జరిగిన బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్31(నమస్తే తెలంగాణ)



మిర్యాలగూడ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

# మంచి మనిషి రవీంద్రను దీవించండి

## పోయినసారి కంటే డబుల్ మెజారిటీతో గెలిపించండి

**కాంగ్రెస్ వల్లే డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ఆలస్యం**

**త్వరలోనే ప్రాజెక్టును పూర్తి చేస్తాం**

**ఉద్యోగ, ఉపాధికి పరిశ్రమలు స్థాపిస్తాం**

**అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేస్తాం**

**అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే జీఓ ఇస్తాం**

**కాంగ్రెస్ నేతలవి సిగ్గులేని మాటలు..**

**దేవరకొండ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**

**సీఎం కేసీఆర్ చెప్పినవన్నీ చేశారు : బీఆర్‌ఎస్ దేవరకొండ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

III

‘రమావత్ రవీంద్రకుమార్ ఉద్యమాల నుంచి వచ్చిన వ్యక్తి. మంచి మనిషి. యువకుడు. నియోజకవర్గం గురించి పరితపించే నేత. ఎవరినీ బాధ పెట్టని లీడర్. ఎప్పుడు కలిసినా వ్యవసాయం, నీళ్ల గురించే చెప్తారు. అలాంటి మంచి మనిషిని దీవించండి. పోయినసారి కంటే 70 నుంచి 80 వేల మెజారిటీ ఇవ్వాలి. అధికారంలోకి వచ్చాక రవీంద్ర కోరిన డిమాండ్లన్నీ నెరవేరుస్తాం. వీలైనంత త్వరగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం. దేవరకొండ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తాం. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కాలేజీలు మంజూరు చేస్తాం. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప పేదలకు చేసిందేమీ లేదు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి’ అని గులాబీ దళపతి, సీఎం కేసీఆర్ తెలిపారు. మంగళవారం దేవరకొండలో జరిగిన బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

– యాదాద్రి భువనగిరి అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ )



దేవరకొండ సభలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్